**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు ది.13-07-2013న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/1357- కౌన్సిల్ వారి తీర్మానం నెం.55, తేది: 17-03-2011 మరియు ప్రభుత్వం వారి ఉత్తర్వులు Go.Rt.No.1296, MA & UD (K2), Department, dt.18-9-2009 లను అనుసరించి విజయవాడ నగరాన్ని సోలార్ సిటీగా తీర్చిదిద్దుటకు ప్రణాళికలు తయారు చేయబడుచున్నవి. అందులో భాగంగా ప్రస్తుతం 'విజయవాడ సోలార్ సిటీ మాస్టర్ ప్లాను' తయారుచేసి మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, న్యూ ఢిల్లీ వారికి సమర్పించి ఆమోదం పొందు స్థితిలో వున్నది. అందుకు గాను ప్రభుత్వం రూ.12.20 లక్షలను మొదటగా మంజూరు చేయుట జరిగినది. భవిష్యత్తులో సదరు మాస్టర్ ప్లాను మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, న్యూఢిల్లీ వారి ఆమోదం పొందితే రూ.19.00 కోట్లు మంజూరు అగు అవకాశం కలదు అప్పుడు సోలార్ సిటీ సెల్‌ను ప్రభుత్వం వారి మార్గదర్శకాల ననుసరించి 5 సంవత్సరములు నిర్వహించవలసి యున్నది.

అందువలన ప్రభుత్వం వారి మార్గదర్శకాల ననుసరించి నగరపాలక సంస్థలో 'సోలార్‌సెల్'ను ఏర్పాటుచేసి భవిష్యత్ కార్యకలాపాలలను నిర్వహించుట జరుగుచున్నది. అందులో భాగంగా ఒక ఇంజనీరు గ్రాడ్యుయేట్‌ను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుట అవసరము వచ్చినందున, క్రితంలో జిల్లా మేనేజరు, NREDCAP, విజయవాడ వారిని కోరగా వారు ఇంజనీరింగు గ్రాడ్యుయేషన్‌చేసి NEDCAP లో అప్రంటీస్ పూర్తి చేసిన మొత్తం 15 మంది జాబితాను పంపియున్నారు. వారిలో ఒకరిని సెలక్టు చేయు నిమిత్తం C.E., గారి నేతృత్వంలో S.E.-1, C.P., A.C(G), E.O.A, E.E.-VI మరియు జిల్లా మేనేజరు, NREDCAP వారితో ది.02-04-2013న మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించుట జరిగినది. హాజరైన 9 మందిలో ఒక్కరైన శ్రీ AVNCDP గుర్రాజు గారు అత్యంత ప్రతిభ కనబరచినందున వారిని ఒక సంవత్సర కాలం పాటు కాంట్రాక్టు బేసిస్‌పై నియమించుటకు, వారికి నెలకు రూ.15,000/- ఫిక్స్‌డ్ పే చెల్లించుటకు నియామక ఉత్తర్వులను ది.17-04-2013 న పంపుట జరిగినది. అందుపై శ్రీ AVNCDP గుర్రాజు గారు ది.02-05-2013 న విధులలో చేరినందున అనుమతించుట జరగినది.

కావున సదరు శ్రీ AVNCDP గుర్రాజు, సోలార్ ఇంజనీరు (కాంట్రాక్టు) గారికి చెల్లించవలసిన వేతనము సోలార్ సెల్ నిర్వహణకు కేటాయించిన మొత్తంలో నుండి చెల్లించు అవకాశము వున్నందున, ఇది నగరపాలక సంస్థకు ఏ మాత్రం అదనపు భారము కానందున, శ్రీ AVNCDP గుర్రాజు, సోలార్ ఇంజనీరు (కాంట్రాక్టు) గారిని నియమిస్తూ కమీషనరు గారు తీసుకున్న చర్యను రాటిఫై చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవబడ్డమైనది. (Rc.E3-114655/13)

2/1358- శ్రీ ఫాదర్ థామస్ కోషీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, నవజీవన్ బాల భవన్ సొసైటీ, విజయవాడ తమ ధరఖాస్తునందు నవజీవన్ బాల భవన్ సొసైటీ వీధి బాలల సంరక్షణ మరియు పునరావాసము కల్పించుట మొదలగు కార్య కలాపములు నిర్వహించుచున్న సంస్థయని వారికి అసెస్మెంటు నెం.15610ఎ, 15611, 12424, 12912గా గల భవనములకు ఇంటిపన్ను మినహాయించవలసినదిగా కోరినారు. వారు సదరు ఆస్తులకు ది.30-9-2012 వరకు యింటిపన్ను బకాయి లేకుండా చెల్లించినారు.

అందుపై వార్డు నెం.23 నందు బావాజి పేట, ఆంధ్ర రత్న రోడ్ లో గ్రౌండు మరియు మొదటి అంతస్తు ఆర్.సి.సి భవనమునకు రెండు అసెస్మెంట్లు కలవు. అవి వరుసగా నెం.15611 (పాతది), 113675 (కొత్తది) మరియు అసెస్మెంటు నెం.15610ఎ (పాతది) 113675 (కొత్తది) గా గల ఆస్తికి అర్ధ సంవత్సరమునకు ఆస్తి పన్ను వరుసగా రూ.19,456/-లు మరియు రూ.16,760/-లు గా వున్నవి. ఈ భవనమునకు రెవ. ఎఫ్.టి.కె.ఎస్.పి.ఎ.సి.హెచ్. సొసైటి పేరు మీద కలవు.

మరియు వార్డు నెం.12ఏ బాప్టిస్టుపాలెం, నాడారు వీధినందు గ్రౌండు మరియు ఫస్టు ఫ్లోరు ఆర్.సి.సి భవనము అసెస్మెంటు నెం.12424 (పాతది), 104123 (కొత్తది)గా గల ఆస్తికి అర్ధ సంవత్సర పన్ను రూ.937/-లుగా మరియు అసెస్మెంటు నెం.12912 (పాతది) 100891 (కొత్తది) గా గల యిల్లు పూర్ణానందంపేట నందలి బత్తులవారి వీధినందు ఎ.సి.రేకుల యిల్లు నవజీవన్ బాల భవన్ సొసైటి పేరుతో కలదు.

పై భవనములు గల ఆస్థులన్నియు దాతృత్వ కార్యకలాపముల నిమిత్తము అనగా వీధి బాలల సంరక్షణ మరియు పునరావాసం నిమిత్తము వాడబడుచున్నందున మరియు సదరు వీధి బాలలనుండి ఎటువంటి ఫీజు వసూలు చేయకుండా ఆశ్రయము మరియు విద్య కల్పించుచున్నందున విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తింపబడిన యక్ట్ నెం.23/81 ననుసరించి, హెచ్.ఎం.సి. యాక్ట్.1955 నందలి సెక్షన్ 202 (1) (బి) ప్రకారము సాధారణ పన్ను మినహాయింపునకు అవకాశము వున్నందున ఈ క్రింది విధముగా జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వవచ్చును.

| అసెస్మెంటు నెం. | అర్ధ సం.నకు పన్ను | జనరల్ టాక్స్ మినహాయింపు | సవరించిన పన్ను |
|---|---|---|---|
| 15610A | 16760 | 7324 | 9436 |
| 15611 | 19456 | 8501 | 10955 |
| 12424 | 9374 | 4096 | 5278 |
| 12912 | 282 | 123 | 159 |

కావున పైన తెల్పిన విధముగా ఫాదర్ ధామస్ కోషీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, నవజీవన్ బాల భవన్ సొసైటీ, విజయవాడ వారికి జనరల్ టాక్స్ మినహాయింపు 10/2012 అర్ధ సంవత్సరము నుండి మంజూరు చేయుట కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

తీర్మానము నెం.1299, ది.25-4-2013 నందు గతములో ఎంతమందికి పన్ను మినహాయింపు ఇచ్చిన వివరములతో తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించడమైనది అని తీర్మానము చేసినారు.

సదరు తీర్మానము ననుసరించి గతములో ఆస్థి పన్నునందు జనరల్ టాక్సు మరియు పూర్తి ఆస్థిపన్ను మినహాయింపు యిచ్చిన ధార్మిక సంస్థల వివరములు స్టాండింగ్ కమిటీ వారి ముందు వుంచడమైనది. (Rc.A8/109522/2011)

3/1359- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కె.బి.ఎన్ సెల్లార్ పార్కింగ్ మరియు పులిపాటి వారి వీధిలో పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టు ది.31-3-2013తో ముగిసియున్నది. సదరు పార్కింగ్ స్థలమును ఒక సంవత్సర కాలముపాటు అనగా ది.01-4-2013 నుండి 31-3-2014 వరకు లీజుకిచ్చుటకుగాను ది.5-3-2013న బహిరంగ వేలము నోటీసు దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు వేలము నోటీసు ప్రకారము ది.14-3-2013న సీల్డు టెండర్లు పిలువబడి ఈ దిగువ తెలిపిన టెండరుదారులు నిర్ణయింపబడిన E.M.D

మొత్తమును చెల్లించి టెండరు నందు పాల్గొన్నారు.

| Sl. No | Name of the Tenderer Sarvasri | Offset value fixed by the office Rs. | Amount offered Sealed Tender Schedule Rs. | Amount offered in Open auction Rs. | E.M.D Paid Rs. |
|---|---|---|---|---|---|
| 1 | Sri P.Murali | 6,16,660/- | 9,99,999/- | 7,60,000/- | 1,54,000/- |
| 2 | Sri M.Durga Rao | 6,16,660/- | 7,66,666/- | 8,00,000/- | 1,54,000/- |
| 3 | Sri Ch. Siva | 6,16,660/- | 6,54,000/- | 6,51,000/- | 1,54,000/- |
| 4 | Sri K. Venkata Subrahmanyam | 6,16,660/- | 3,25,125/- | 7,64,000/- | 1,54,000/- |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము హెచ్చు టెండరు మొత్తము ఆఫరు చేసిన శ్రీ పి. మురళి గారికి కె.బి.యన్. సెల్లార్ పార్కింగ్ మరియు పులిపాటి వారి వీధిలో పార్కింగ్ పీజు వసూలు చేయు కాంట్రాక్టును స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకు ఇచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి. ఎన్.5-10417/2002)

4/1360- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుచున్న రాజీవ్ గాంధీ పార్కును మరింత ఆహ్లాదభరితముగా పిల్లలకు మరియు పెద్దలకు ఉత్సాహాన్ని యిచ్చే వివిధ రకములైన ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను కార్పోరేషన్‌కు ఆర్థిక భారము లేకుండా రాబడి వచ్చు విధముగా ఏర్పాటు చేయుటకు ఆసక్తి గల ఏజన్సీలనుండి ఆసక్తి వ్యక్తీకరణను పత్రికాముఖముగా ఆహ్వానించడమైనది.

రాజీవ్ గాంధీ పార్కు నందలి సువిశాలమైన ఖాళీ స్థలములో వివిధ ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను ఆయా లీజుదారులు వారి స్వంత పెట్టుబడితో ఏర్పాటు చేసి వారే నడుపుకొనుటకు నగరపాలక సంస్థకు సదరు స్థలము నిమిత్తము లీజును చెల్లించుటకు ఇరువురు పెట్టుబడిదారులు ప్రతిపాదనలు సమర్పించియున్నారు. అందు శ్రీ పి.అన్నారావు గారు పిల్లలకు మరియు పెద్దలకు సంబంధించిన ఎమ్యూజ్‌మెంట్స్ నిమిత్తము సమర్పించిన ప్రతిపాదనలు దిగువ విధముగా పేర్కొనడమైనది.

పెట్టుబడిదారుని పేరు: **పి అన్నారావు**

<table>
<tr><th>ప్రతిపాదిత ఏరియా</th><th>ప్రతిపాదిత ప్లే ఐటెమ్</th><th>అవసరమగు ఏరియా అడుగులలో</th><th>అంచనా వ్యయము రూ.లక్షల లో</th><th>టికెట్ రేటు ఒక్కొక్కరికి పిల్లలకు & పెద్దలకు</th><th>ఆడుకొనుటకు అనుమతించు సమయము</th><th>నిర్మాణ కాల వ్యవధి</th><th>లీజు కాలము</th><th>పెట్టుబడిదారులు VMC కు చెల్లించుటకు ప్రతిపాదించిన లీజు మొత్తము రూ.</th><th>ఆఫీసువారు ప్రతిపాదించిన టికెట్ షేర్ రూ.</th></tr>
<tr><td rowspan="4">రాజీవ్ గాంధీ పార్కునందు గల మ్యూజిక్ ఫౌంటైన్ దగ్గర</td><td>జెయింట్ వీల్</td><td>50x40</td><td>18</td><td>20/-</td><td>20 ని.లు</td><td rowspan="4">5 నెలలు</td><td rowspan="4">3 సంవత్సరములు</td><td rowspan="4">500000/- సంవత్సరమునకు</td><td rowspan="4">5/- ఒక్కొక్క టిక్కెట్టుపై</td></tr>
<tr><td>మెషిన్ ట్రీ</td><td>150x40</td><td>27</td><td>20/-</td><td>10 ని.లు</td></tr>
<tr><td>కొలంబస్</td><td>50x40</td><td>15</td><td rowspan="2">20/-</td><td rowspan="2">20 ని.లు</td></tr>
<tr><td>TOTAL</td><td>250x120</td><td>60</td></tr>
</table>

కావున పైన పేర్కొన్న ఆట పరికరములను రాజీవ్ గాంధీ పార్కులో పైన పేర్కొన్న నిర్దేశిత ప్రదేశములో శ్రీ పి.అన్నారావు అను పెట్టుబడిదారుడు వారి స్వంత పెట్టుబడితో నగరపాలకసంస్థ యింజనీరింగ్, ఉద్యానవన శాఖ మరియు ఇతర టెక్నికల్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేయుటకు మరియు సదరు ఎమ్యూజ్‌మెంట్ ఐటమ్స్‌ను వారే మూడు సంవత్సరములపాటు నిర్వహించుకొనుటకు నగరపాలక సంస్థకు పైన పేర్కొన్నవిధముగా ప్రతిపాదిత లీజు మొత్తము త్రైమాసిక చెల్లింపులు చేయుచూ

మరియు E-pass సిస్టమ్ ద్వారా టికెట్‌షేర్ ప్రకారము సదరు మొత్తములు త్రైమాసిక మొత్తమునకు ఎక్కువగా వచ్చిన ఆ ప్రకారము జమచేయుటకు మరియు తక్కువ వచ్చినచో తదుపరి త్రైమాసిక చెల్లింపులందు మినహాయించి చెల్లించుటకు ప్రతిపాదించడమైనది.

సదరు లీజుదారులు అంగీకార లేఖ యిచ్చిన పది రోజులలోగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును సమర్పించి ఆమోదము పొందిన పిమ్మట ఏడు రోజులలో స్థలమును స్వాధీనము చేసుకొని పై పట్టికలో నిర్దేశించిన కాల వ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తిచేయవలయును మరియు పనిని ప్రారంభించుటకు ముందుగా ప్రతిపాదిత లీజుమొత్తము పై 25% శాతము సెక్యూరిటీ డిపాజిట్‌గా నగరపాలక సంస్థకు చెల్లించవలయును. సదరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము లీజుకాలము పూర్తి అగునంతవరకు నగరపాలక సంస్థ నందు ఉంచబడి లీజు అగ్రిమెంటు కండిషనులననుసరించి ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి లీజుదారునికి చెల్లింపబడును.

పైన పేర్కొనిన పెట్టుబడిదారులు వారి స్వంత పెట్టుబడులను భారీస్థాయిలో పెట్టుచున్నందున తదుపరి ప్రతి మూడు సంవత్సరముల కొకసారి లీజుకాలము ఆరు సంవత్సరములకు మించకుండా పొడిగించుటకు మరియు లీజుమొత్తములను ప్రతి మూడు సంవత్సరములకు అప్పటి నిబంధనలకు అనుగుణంగా పెంపుదల చేయుటకున్నూ ప్రస్తుతము ప్రాధమికముగా మూడు సంవత్సరములు పైన పేర్కొన్న స్థలమును శ్రీ.పి.అన్నారావు గారికి పైన పేర్కొన్న ప్రతిపాదిత టికెట్ షేర్‌ల ప్రకారము లీజు కిచ్చుటకు స్థాయీ సంఘమువారి అనుమతి కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.H1-120509 - I / 13)

5/1361- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న రాజీవ్ గాంధీ పార్కును మరింత ఆహ్లాదభరితముగా పిల్లలకు మరియు పెద్దలకు ఉత్సాహాన్ని యిచ్చే వివిధ రకములైన ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను కార్పోరేషన్‌కు ఆర్థిక భారము లేకుండా రాబడి వచ్చు విధముగా ఏర్పాటు చేయుటకు ఆసక్తి గల ఏజన్సీలనుండి ఆసక్తి వ్యక్తీకరణను పత్రికాముఖముగా ఆహ్వానించడమైనది.

రాజీవ్ గాంధీ పార్కు నందలి ఖాళీ రూములలో వివిధ ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను ఆయా ఏజన్సీల వారు వారి స్వంత పెట్టుబడితో ఏర్పాటు చేసి వారే నడుపుకొనుటకు నగరపాలక సంస్థకు సదరు స్థలము నిమిత్తము లీజును చెల్లించుటకు ఇరువురు పెట్టుబడిదారులు ప్రతిపాదనలు సమర్పించియున్నారు. అందు శ్రీ పి.అన్నారావు గారు పిల్లలకు మరియు పెద్దలకు సంబంధించిన ఎమ్యూజ్‌మెంట్స్ నిమిత్తము సమర్పించిన ప్రతిపాదనలు దిగువ విధముగా పేర్కొనడమైనది.

పెట్టుబడిదారుని పేరు : **పి.అన్నారావు**

| ప్రతిపాదిత రూములు | ప్రతిపాదిత ప్లే ఐటెమ్ | అవసరమగు ఏరియా అడుగులలో | అంచనా వ్యయము రూ.లక్షలలో | టికెట్ రేటు ఒక్కొక్కరికి పిల్లలకు మాత్రమే | ఆడుకొనుటకు అనుమతించు సమయము | నిర్మాణ కాల వ్యవధి | లీజు కాలము | పెట్టుబడిదారులు VMC కు చెల్లించుటకు ప్రతిపాదించిన లీజు మొత్తము రూ. | ఆఫీసు వారు ప్రతిపాదించిన టికెట్ షేర్ రూ. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 to 7 | బంపర్ కార్స్ - 1 unit (made in Japan) | 20x140 | 1500000/- | 20/- | 15 ని.లు | | | | 5/- |
| 8 to 15 | బౌలింగ్ గేమ్ - 1 unit | 20x160 | 2000000/- | 50/- | 5 రౌండ్లు 10 బాల్స్ | | | | 12/- |
| 16 to 23 | i) యిన్‌ఫ్లాటబుల్ ఐటెమ్స్ - 9 నెం<br>ii) వివిధ పిల్లల రైడ్స్ - 30 నెం | 20x160 | 1500000/- | 10/- ఒక్కొక్క ఐటెమ్‌కు (say 390/-) | 10 ని.లు | 5 నెలలు | 3 సం.లు | 450000/- సం.నకు | 2/- |
| మొత్తము 23 రూములు | రూమ్ రిపేర్స్ | ----- | 1000000/- | | | | | | |
| | TOTAL | **60x460** | **6000000/-** | | | | | | |

కావున పైన పేర్కొన్న ఆట పరికరములను రాజీవ్ గాంధీ పార్కులో పైన పేర్కొన్న నిర్దేశిత రూములలో వారి స్వంత ఖర్చులతో మరమ్మత్తులు చేసుకొనుటకు మరియు విడి విడిగా వున్న 1 నుండి 23 వరకు గల రూములను ఏకముచేసుకొని ఆయా ఎమ్యూజ్‌మెంట్ ఐటమ్స్‌ను ఏర్పాటు చేయుటకు శ్రీ పి.అన్నారావు గారు అను పెట్టుబడిదారులు వారి స్వంత పెట్టుబడితో నగరపాలకసంస్థ యింజినీరింగ్, ఉద్యానవనశాఖ మరియు యితర టెక్నికల్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేయుటకు మరియు సదరు

ఎమ్యూజ్‌మెంట్ అయిటమ్స్‌ను వారే మూడు సంవత్సరములపాటు నిర్వహించుకొనుటకు నగరపాలక సంస్థకు పైన పేర్కొన్నవిధముగా ప్రతిపాదిత లీజు మొత్తము త్రైమాసిక చెల్లింపులు చేయుచూ మరియు E-pass సిస్టమ్ ద్వారా టికెట్‌షేర్ ప్రకారము సదరు మొత్తములు త్రైమాసిక మొత్తమునకు ఎక్కువగా వచ్చిన ఆ ప్రకారము జమచేయుటకు మరియు తక్కువ వచ్చినచో తదుపరి త్రైమాసిక చెల్లింపులందు మినహాయించి చెల్లించుటకు ప్రతిపాదించడమైనది.

సదరు లీజుదారులు అంగీకార లేఖ యిచ్చిన పది రోజులలోగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును సమర్పించి ఆమోదము పొందిన పిమ్మట ఏడు రోజులలో స్థలమును స్వాధీనము చేసుకొని పై పట్టికలో నిర్దేశించిన కాల వ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తి చేయవలయును మరియు పనిని ప్రారంభించుటకు ముందుగా ప్రతిపాదిత లీజుమొత్తము పై 25% సెక్యూరిటీ డిపాజిట్‌గా నగరపాలక సంస్థకు చెల్లించవలయును సదరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము లీజుకాలము పూర్తి అగునంతవరకు నగరపాలక సంస్థ నందు ఉంచబడి లీజు అగ్రిమెంటు కండిషనులననుసరించి ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి లీజుదారునికి చెల్లింపబడును.

పైన పేర్కొనిన పెట్టుబడిదారులు వారి స్వంత పెట్టుబడులను భారీస్థాయిలో పెట్టుచున్నందున తదుపరి ప్రతి మూడు సంవత్సరముల కొకసారి లీజుకాలము ఆరు సంవత్సరములకు మించకుండా పొడిగించుటకు మరియు లీజుమొత్తములను ప్రతి మూడు సంవత్సరములకు అప్పటి నిబంధనలకు అనుగుణంగా పెంపుదల చేయుటకున్నూ ప్రస్తుతము ప్రాధమికముగా మూడుసంవత్సరములు పైన పేర్కొన్న రూములను శ్రీ పి.అన్నారావు గారికి పైన పేర్కొన్న టికెట్‌షేర్‌ల ప్రకారము లీజు కిచ్చుటకు స్థాయీ సంఘమువారి అనుమతి కోరుతున్న ఆఫీసుసూచన చదవడమైనది.

(Rc.H1-120512-II /13)

6/1362- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుచున్న రాజీవ్ గాంధీ పార్కును మరింత ఆహ్లాదభరితముగా పిల్లలకు మరియు పెద్దలకు ఉత్సాహాన్ని యిచ్చే వివిధ రకములైన ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను కార్పొరేషన్‌కు ఆర్థిక భారము లేకుండా రాబడి వచ్చు విధముగా ఏర్పాటు చేయుటకు ఆసక్తి గల ఏజన్సీలనుండి ఆసక్తి వ్యక్తీకరణను పత్రికాముఖముగా ఆహ్వానించడమైనది.

రాజీవ్ గాంధీ పార్కు నందలి సువిశాలమైన ఖాళీ స్థలములో వివిధ ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను ఆయా లీజుదారులు వారి స్వంత పెట్టుబడితో ఏర్పాటు చేసి వారే నడుపుకొనుటకు నగరపాలక సంస్థకు సదరు స్థలము నిమిత్తము లీజును చెల్లించుటకు ఇరువురు పెట్టుబడిదారులు ప్రతిపాదనలు సమర్పించియున్నారు. అందు శ్రీ కె. శ్రీనివాసరావు గారు కేవలం పిల్లలకు సంబంధించిన ఎమ్యూజ్‌మెంట్స్ నిమిత్తము సమర్పించిన ప్రతిపాదనలు దిగువ విధముగా పేర్కొనడమైనది.

పెట్టుబడిదారుని పేరు : **కె. శ్రీనివాస రావు**

| **ప్రతిపాదిత ఏరియా** | **ప్రతిపాదిత ప్లే ఐటెమ్** | **అవసరమగు ఏరియా స్కే.మీ లలో** | **అంచనా వ్యయము రూ.లక్షలలో** | **టికెట్ రేటు ఒక్కొక్కరికి పిల్లలకు మాత్రమే** | **ఆడుకొనుటకు అనుమతించు సమయము** | **నిర్మాణ కాలవ్యవధి** | **లీజు కాలము** | **పెట్టుబడిదారులు VMC కు చెల్లించుటకు ప్రతిపాదించిన లీజు మొత్తము రూ.** | **ఆఫీసువారు ప్రతిపాదించిన టికెట్ షేర్ రూ.** |
|---|---|---|---|---|---|---|---|---|---|
| రాజీవ్ గాంధీ పార్కు నందు గల మ్యూజిక్ ఫౌంటైన్ దగ్గర | కిడ్స్ ఫిట్‌నెస్ ప్లే స్ట్రక్చర్ | 400 | 100000/- | రూ.40/- (అన్ని ఐటెమ్స్‌కు కలిపి) | 30 ని.లు | 3 to 4 నెలలు | 3 సంవత్సరములు | 150000/- సంవత్సరమునకు | రూ10/- ఒక్కొక్క టికెట్టుపై |
| | రోబోట్ స్పైడర్ | 340 | 750000/- | | | | | | |
| | జంపింగ్ | 115 | 170000/- | | | | | | |
| | మల్టీ స్వింగ్ | 85 | 182000/- | | | | | | |
| | క్లైంబింగ్ వాల్ | 65 | 160000/- | | | | | | |
| | స్ప్రింగ్ రైడర్ - 4 నెం | 80 (ఒక్కొక్క దానికి 20) | 180000/- | | | | | | |
| | TOTAL | **1085** | **1542000/-** | | | | | | |

కావున పైన పేర్కొన్న ఆట పరికరములను రాజీవ్ గాంధీ పార్కులో పైన పేర్కొన్న నిర్దేశిత ప్రదేశములో శ్రీ కె. శ్రీనివాసరావు అను పెట్టుబడిదారుడు వారి స్వంత పెట్టుబడితో నగరపాలక సంస్థ యింజనీరింగ్, ఉద్యానవన శాఖ మరియు యితర టెక్నికల్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేయుటకు మరియు సదరు ఎమ్యూజ్‌మెంట్ ఐటమ్స్‌ను వారే మూడు సంవత్సరములపాటు నిర్వహించుకొనుటకు

నగరపాలక సంస్థకు పైన పేర్కొన్న విధముగా ప్రతిపాదిత లీజు మొత్తము త్రైమాసిక చెల్లింపులు చేయుచూ మరియు E-pass సిస్టమ్ ద్వారా టికెట్‌షేర్ ప్రకారము సదరు మొత్తములు త్రైమాసిక మొత్తమునకు ఎక్కువగా వచ్చిన ఆ ప్రకారము జమ చేయుటకు మరియు తక్కువ వచ్చినచో తదుపరి త్రైమాసిక చెల్లింపులందు మినహాయించి చెల్లించుటకు ప్రతిపాదించడమైనది.

సదరు లీజుదారులు అంగీకార లేఖ యిచ్చిన పది రోజులలోగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును సమర్పించి ఆమోదము పొందిన పిమ్మట ఏడు రోజులలో స్థలమును స్వాధీనము చేసుకొని పై పట్టికలో నిర్దేశించిన కాల వ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తి చేయవలయును మరియు పనిని ప్రారంభించుటకు ముందుగా ప్రతిపాదిత లీజు మొత్తముపై 25% శాతము సెక్యూరిటీ డిపాజిట్‌గా నగరపాలక సంస్థకు చెల్లించవలయును. సదరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము లీజు కాలము పూర్తి అగునంతవరకు నగరపాలక సంస్థ నందు ఉంచబడి లీజు అగ్రిమెంటు కండిషనులననుసరించి ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి లీజుదారునికి చెల్లింపబడును.

పైన పేర్కొనిన పెట్టుబడిదారులు వారి స్వంత పెట్టుబడులను భారీస్థాయిలో పెట్టుచున్నందున తదుపరి ప్రతి మూడు సంవత్సరముల కొకసారి లీజు కాలము ఆరు సంవత్సరములకు మించకుండా పొడిగించుటకు మరియు లీజు మొత్తములను ప్రతి మూడు సంవత్సరములకు అప్పటి నిబంధనలకు అనుగుణంగా పెంపుదల చేయుటకున్నూ ప్రస్తుతము ప్రాధమికముగా మూడుసంవత్సరములు పైన పేర్కొన్న స్థలమును శ్రీ కె.శ్రీనివాసరావు గారికి పైన పేర్కొన్న ప్రతిపాదిత టికెట్‌షేర్‌ల ప్రకారము లీజు కిచ్చుటకు స్థాయీ సంఘమువారి అనుమతి కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.H1-120509-II /13)

7/1363- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న రాజీవ్ గాంధీ పార్కును మరింత ఆహ్లాదభరితముగా పిల్లలకు మరియు పెద్దలకు ఉత్సాహాన్ని యిచ్చే వివిధ రకములైన ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను కార్పోరేషన్‌కు ఆర్ధిక భారము లేకుండా రాబడి వచ్చు విధముగా ఏర్పాటు చేయుటకు ఆసక్తి గల ఏజన్సీలనుండి ఆసక్తి వ్యక్తీకరణను పత్రికాముఖముగా ఆహ్వానించడమైనది.

రాజీవ్ గాంధీ పార్కు నందలి ఖాళీ రూములలో వివిధ ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను ఆయా ఏజన్సీల వారు వారి స్వంత పెట్టుబడితో ఏర్పాటు చేసి వారే నడుపుకొనుటకు నగరపాలక సంస్థకు సదరు స్థలము నిమిత్తము లీజును చెల్లించుటకు ఇరువురు పెట్టుబడిదారులు ప్రతిపాదనలు సమర్పించియున్నారు. అందు శ్రీ ఎన్.వెంకటేశ్వరరావు గారు కేవలం పిల్లలకు సంబంధించిన ఎమ్యూజ్‌మెంట్స్ నిమిత్తము సమర్పించిన ప్రతిపాదనలు దిగువ విధముగా పేర్కొనడమైనది.

పెట్టుబడిదారుని పేరు : **ఎన్.వెంకటేశ్వరరావు**

| **ప్రతిపాదిత రూములు** | **ప్రతిపాదిత ప్లే ఐటెమ్** | **అవసరమగు ఏరియా అడుగులలో** | **అంచనా వ్యయము రూ.లక్ష లలో** | **టికెట్ రేటు ఒక్కొక్కరికి పిల్లలకు మాత్రమే** | **ఆడుకొనుటకు అనుమతించు సమయము** | **నిర్మాణ కాల వ్యవధి** | **లీజు కాలము** | **పెట్టుబడిదారులు VMC కు చెల్లించుటకు ప్రతిపాదించిన లీజు మొత్తము రూ.** | **ఆఫీసు వారు ప్రతిపాదించిన టికెట్ షేర్ రూ.** |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 24 to 29 (6 రూములు) | X Box 360 - LCDs (8 nos) (made in Japan) | 20x30 | 1500000 | 25/- ఒక్కొక్క ఐటెమ్‌కు (say 200/-) | 20 ని.లు | 5 నెలలు | 9 సం.లు | 105000/- సంవత్సరమునకు | 5/- |

కావున పైన పేర్కొన్న ఆటపరికరములను రాజీవ్ గాంధీపార్కులో పైన పేర్కొన్న నిర్దేశిత రూములలో వారి స్వంత ఖర్చులతో మరమ్మత్తులు చేసుకొనుటకు మరియు విడివిడిగా వున్న 24 నుండి 29 వరకు గల 6 రూములను ఏకముచేసుకొని ఆయా ఎమ్యూజ్‌మెంట్ ఐటమ్స్‌ను ఏర్పాటు చేయుటకు శ్రీ ఎన్.వెంకటేశ్వరరావు గారు అను పెట్టుబడిదారులు వారి స్వంత పెట్టుబడితో నగరపాలకసంస్థ యింజినీరింగ్, ఉద్యానవనశాఖ మరియు యితర టెక్నికల్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేయుటకు మరియు సదరు ఎమ్యూజ్‌మెంట్ అయిటమ్స్‌ను వారే మూడు సంవత్సరములపాటు నిర్వహించుకొనుటకు నగరపాలకసంస్థకు పైన పేర్కొన్న విధముగా ప్రతిపాదిత లీజు మొత్తము త్రైమాసిక చెల్లింపులు చేయుచూ మరియు E-pass సిస్టమ్ ద్వారా టికెట్‌షేర్ ప్రకారము సదరు మొత్తములు త్రైమాసిక మొత్తమునకు

ఎక్కువగా వచ్చిన ఆ ప్రకారము జమచేయుటకు మరియు తక్కువ వచ్చినచో తదుపరి త్రైమాసిక చెల్లింపులందు మినహాయించి చెల్లించుటకు ప్రతిపాదించడమైనది.

సదరు లీజుదారులు అంగీకార లేఖ యిచ్చిన పది రోజులలోగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును సమర్పించి ఆమోదము పొందిన పిమ్మట ఏడు రోజులలో స్థలమును స్వాధీనము చేసుకొని పై పట్టికలో నిర్దేశించిన కాలవ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తిచేయవలయును మరియు పనిని ప్రారంభించుటకు ముందుగా ప్రతిపాదిత లీజుమొత్తము పై 25% సెక్యూరిటీ డిపాజిట్‌గా నగరపాలక సంస్థకు చెల్లించవలయును సదరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము లీజుకాలము పూర్తి అగునంతవరకు నగరపాలకసంస్థ నందు ఉంచబడి లీజు అగ్రిమెంటు కండిషనుల ననుసరించి ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి లీజుదారునికి చెల్లింపబడును

పైన పేర్కొనిన పెట్టుబడిదారులు వారి స్వంత పెట్టుబడులను భారీస్థాయిలో పెట్టుచున్నందున తదుపరి ప్రతి మూడు సంవత్సరముల కొకసారి లీజుకాలము ఆరు సంవత్సరములకు మించకుండా పొడిగించుటకు మరియు లీజుమొత్తములను ప్రతి మూడు సంవత్సరములకు అప్పటి నిబంధనలకు అనుగుణంగా పెంపుదల చేయుటకున్నూ ప్రస్తుతము ప్రాధమికముగా మూడు సంవత్సరములు పైన పేర్కొన్న రూములను శ్రీ ఎన్.వెంకటేశ్వరరావు గారికి పైన పేర్కొన్న టికెట్‌షేర్‌ల ప్రకారము లీజు కిచ్చుటకు స్థాయీ సంఘమువారి అనుమతి కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.H1-120512- I /13)

8/1364- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న డా. బి.ఆర్.అంబేద్కర్ పార్కును మరింత ఆహ్లాదభరితముగా పిల్లలకు మరియు పెద్దలకు ఉత్సాహాన్ని యిచ్చే వివిధ రకములైన ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను కార్పోరేషన్‌కు ఆర్ధిక భారము లేకుండా రాబడి వచ్చు విధముగా ఏర్పాటు చేయుటకు ఆసక్తి గల ఏజన్సీలనుండి ఆసక్తి వ్యక్తీకరణను పత్రికాముఖముగా ఆహ్వానించడమైనది.

డా. బి.ఆర్.అంబేద్కర్ పార్కు నందలి ఖాళీ స్థలములో వివిధ ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్స్‌ను ఆయా లీజుదారులు వారి స్వంత పెట్టుబడితో ఏర్పాటు చేసి వారే నడుపుకొనుటకు నగరపాలక సంస్థకు సదరు స్థలము నిమిత్తము లీజును చెల్లించుటకు యిరువురు పెట్టుబడిదారులు ప్రతిపాదనలు సమర్పించియున్నారు. కాగా అందు శ్రీ వి.మాల్యాద్రి గారు చేసిన ప్రతిపాదనలు పూర్తిస్థాయిలో వున్నందున వారి ప్రతిపాదనలు పరిగణించుచూ పిల్లలకు మరియు పెద్దలకు సంబంధించిన ఎమ్యూజ్‌మెంట్ ఐటెమ్‌ను దిగువవిధముగా చూపడమైనది

పెట్టుబడిదారుని పేరు : **శ్రీ వి.మాల్యాద్రి**

| ప్రతిపాదిత ఏరియా | ప్రతిపాదిత ప్లే ఐటెమ్ | అవసరమగు ఏరియా స్కే.మీ లలో | అంచనా వ్యయము రూ.లక్షలలో | టికెట్ రేటు ఒక్కొక్కరికి పిల్లలకు మాత్రమే | ఆడు కొనుటకు అనుమతించు సమయము | నిర్మాణ కాలవ్యవధి | లీజు కాలము | పెట్టుబడిదారులు VMC కు చెల్లించుటకు ప్రతిపాదించిన లీజు మొత్తము రూ. | ఆఫీసు వారు ప్రతిపాదించిన టికెట్ షేర్ రూ. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| డా.బి.ఆర్. అంబేద్కర్ పార్కు లింక్ మెష్ ప్రక్కన | జెయింట్ వీల్ | 105 | 12,00,000/- | అడల్ట్స్ - 30/-<br>చిల్డ్రన్ - 20/ | 10 ని | 3 నెలలు | 3 సం.లు | 1,35,738/- సం.నకు | 10/-<br>5/- |

కావున పైన పేర్కొన్న ఆటపరికరములను డా.బి.ఆర్.అంబేద్కర్ పార్కులో పైన పేర్కొన్న నిర్దేశిత ప్రదేశములో శ్రీ వి.మాల్యాద్రి అను పెట్టుబడిదారుడు వారి స్వంత పెట్టుబడితో నగరపాలక సంస్థ యింజనీరింగ్, ఉద్యానవన శాఖ మరియు యితర టెక్నికల్ అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేయుటకు మరియు సదరు ఎమ్యూజ్‌మెంట్ ఐటమ్స్‌ను వారే మూడు సంవత్సరములపాటు నిర్వహించుకొనుటకు నగరపాలక సంస్థకు పైన పేర్కొన్న విధముగా ప్రతిపాదిత లీజు మొత్తము త్రైమాసిక చెల్లింపులు చేయుచూ మరియు e-పాస్ సిస్టమ్ ద్వారా టికెట్‌షేర్ ప్రకారము సదరు మొత్తములు త్రైమాసిక మొత్తమునకు ఎక్కువగా వచ్చిన ఆ ప్రకారము జమచేయుటకు మరియు తక్కువ వచ్చినచో తదుపరి త్రైమాసిక చెల్లింపులందు మినహాయించి చెల్లించుటకు ప్రతిపాదించడమైనది.

సదరు లీజుదారులు అంగీకార లేఖ యిచ్చిన పది రోజులలోగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును సమర్పించి ఆమోదము పొందిన పిమ్మట ఏడు రోజులలో స్థలమును స్వాధీనము చేసుకొని పై పట్టికలో నిర్దేశించిన కాల వ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తిచేయవలయును మరియు పనిని ప్రారంభించుటకు ముందుగా ప్రతిపాదిత లీజుమొత్తము పై 25% శాతము సెక్యూరిటీ డిపాజిట్‌గా నగరపాలక సంస్థకు చెల్లించవలయును. సదరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము లీజుకాలము పూర్తి అగునంతవరకు నగరపాలక సంస్థ నందు ఉంచబడి లీజు అగ్రిమెంటు కండిషనులననుసరించి ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి లీజుదారునికి చెల్లింపబడును.

కావున పైన పేర్కొన్న స్థలమును శ్రీ వి.మాల్యాద్రి గారికి పైన పేర్కొన్న ప్రతిపాదిత టికెట్‌షేర్‌ల ప్రకారము 3 సంవత్సరములపాటు లీజుకిచ్చుటకు స్థాయీ సంఘమువారి అనుమతి కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.H1- 121264/13)

9/1365- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో పార్కులు, సెంట్రల్ డివైడర్స్ గ్రీన్ బెల్టులు ట్రాఫిక్ ఐలాండ్స్ నిర్వహణ కొరకు 22 డ్వాక్రా / సి.యం.ఇ.వై. గ్రూపులలో సుమారు 170 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పార్కులు, గ్రీనరీ పనులు (సెంట్రల్ డివైడర్లు ట్రాఫిక్ ఐలాండ్స్ గ్రీన్ బెల్టు లందు కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లయింట్లను పూర్తిచేయుట అవసరమైన చోట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను అభివృద్ధిచేయుట, నర్సరీలలో మొక్కలు పెంచుట, తోట పనులు చేయుట, ఊడ్చుట, ఆకుల చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుటకుగాను వర్కర్లు గ్రూపులుగా ఏర్పడటమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ పార్కుల యందు పైన పేర్కొన్న పనులు నిర్వహించుటకుగాను సుమారుగా 22 గ్రూపులుగా 170 మంది వర్కర్లు ప్రస్తుతము పనిచేయుచున్నారు, వీరు కార్పోరేషను వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి ఆయా పనులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు వర్కర్లకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.333 యం.ఏ., అండ్ యు.డి.(జి2) డిపార్టుమెంటు, తేది: 7-3-2011 మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.75, తేది: 14-6-2011 ననుసరించి కనీస వేతనము రూ.6700/-లు చెల్లించవలసియున్నది. కనీస వేతనముతోపాటుగా ఇన్సూరెన్సు (ఇ.యస్.ఐ.) మరియు పి.యఫ్. కూడా యజమాని వాటా మరియు గ్రూపుల వాటాతో సహా కలిపి చెల్లించడం జరుగుచున్నది.

సదరు 22 గ్రూపుల యందు విధులు నిర్వహించుచున్న సుమారుగా 170 వర్కర్లకుగాను ఒక సంవత్సర కాలమునకుగాను అనగా ది.1-4-2013 నుండి 31-3-2014 వరకు అవసరమగు వ్యయం సుమారుగా రూ.1,25,00,000 (కోటి యిర్వై అయిదు లక్షలు), సదరు ఖర్చు నిమిత్తము బడ్జెట్ అంచనాను 2013-2014 సం.ము బడ్జెట్ అంచనాల యందు ఎవిన్యూ మరియు తోటల నిర్వహణ పద్దు క్రింద రూ.1,25,00,000/- (కోటి యిర్వై అయిదులక్షలు), రూపాయలను చూపబడినది కావున ఒక సంవత్సరము అనగా ది.1-4-2013 నుండి 31-3-2014 వరకు డ్వాక్రా వర్కర్ల యొక్క వేతనములకు అవసరమగు వ్యయము సుమారుగా రూ.1,25,00,000/- (కోటి యిర్వై అయిదు లక్షలు), మంజూరు చేయవలసినదిగా మరియు సదరు 22 గ్రూపులను కొనసాగించుచున్న ఆఫీసు వారు తీసుకొన్న చర్యను క్రమబద్దము (ratify) చేయవలసినదిగా కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఈ ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.హెచ్.1-53573 / 04)

10/1366- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్వయం సహాయక సంఘ సభ్యులకు మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ఫ్యాషన్‌బుల్ గార్మెంట్స్ తయారీ నందు శిక్షణ ఇచ్చుట మరియు తద్వారా వారి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధిపరుచుటకుగాను విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానందరెడ్డి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు మరియు ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం కాంప్లెక్స్ 2వ అంతస్తు నందు రెండు శిక్షణా కేంద్రములు ఏర్పాటు చేయడమైనది.

స్థాయీ సంఘం వారి తీర్మానం నెం-941, తేది.12-06-12 ప్రకారము పై తెలిపిన రెండు శిక్షణా కేంద్రములు నిర్వహించుటకు కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ కె.సత్యనారాయణ ఇన్‌స్ట్రక్టర్‌గా మరియు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్‌గా నెలకు రూ.7000/- మరియు రూ.5,000/- పై నియమించగా, వారి కాల పరిమితి ది.28-1-2013 తో ముగిసియున్నది.

పై తెల్పిన రెండు శిక్షణా కేంద్రముల యందు నాలుగు బ్యాచ్‌లలో 245 మంది శిక్షణ పొందియున్నారు. శిక్షణ పొందిన మహిళలకు స్వయం ఉపాధి పథకము క్రింద కుట్టు మిషన్లు ఏర్పాటు చేయు నిమిత్తం వారి దరఖాస్తులను వివిధ బ్యాంకులకు పంపడమైనది. బ్యాంకుల నుండి ఋణ అంగీకార పత్రము వచ్చిన వెంటనే కుట్టుమిషన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకొనబడును. ప్రస్తుతము శిక్షణాకేంద్రము యందు ఐదవ బ్యాచ్‌లో మొత్తము 60 మంది మహిళలు శిక్షణ పొందుచున్నారు.

కావున శ్రీ కె.సత్యనారాయణ ఇన్‌స్ట్రక్టర్‌గా మరియు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్‌గా వారి కాల పరిమితి మరియొక 11 నెలలు కాలము పాటు అనగా ది.29-01-2013 నుండి 28-12-2013 వరకు ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనముపై పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U4-16388/04)

11/1367- స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.1253, తేది.28.3.2013 ననుసరించి పట్టణ సమాజాభివృద్ధి విభాగము నందు కాంట్రాక్టు పద్ధతిపై రోజుకు రూ.312.50 ల వేతనముపై పనిచేయుచున్న శ్రీ కె.అనిల్ కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ గారి కాలపరిమితి ది.16.5.2013 వ తేదితో ముగిసియున్నది.

అర్జీదారుని యొక్క సర్వీసు 16 సం.ల నుండి ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో 11 నెలలకు ఒకసారి రెన్యువల్ చేయడం జరుగుచున్నది.

శ్రీ కె.అనిల్‌కుమార్ గారు ప్రస్తుతము పట్టణ సమాజవృద్ధి విభాగం ద్వారా నిర్వహించు వేడుకలు, ఉత్సవములు, స్వయం సహాయక సంఘాల మీటింగులు, ట్రైనింగులు, గ్రామసభలు నిర్వహణలందు లైటింగ్ మరియు సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటుచేయుట మరియు వాటి నిర్వహణ, కుట్టుమిషన్‌లు రిపేరు చేయుట, జనశ్రీ భీమాయోజన మరియు అభయహస్తం క్లైయిమ్స్ పరిష్కరించుటలో భీమామిత్రలా పనిచేయుట ఇవికాక అవుట్ టపా మొదలగు పనులు నిర్వహించుచున్నాడు. కావున వారి సేవలు యు.సి.డి.క్షేత్ర మరియు ఆఫీసు విభాగాలలో అవసరమై యున్నవి.

యు.సి.డి.విభాగము నందు వారి 16 సంవత్సరముల అనుభవం వలన వారి తదుపరి సేవల ఉపయోగమునూ మరియు యు.సి.డి.విభాగము కాంట్రాక్టు పద్ధతిపై సర్వీసు చేయుచున్న 21 మంది కమ్యూనిటి ఆర్గనైజర్లు, 3 జూ.స్పెషలిస్టులు మరియు ఒక స్పెషలిస్టుల సర్వీసులను దృష్టిలో వుంచుకొని అదే పద్ధతిపై శ్రీ కె.అనిల్‌కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ గారి సర్వీసును ది.17-5-2013 న నిలుపుదల చేసి మరియొక 11 నెలల కాలము పాటు అనగా ది. 18-5-2013 నుండి 17-4-2014 వరకు ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో ప్రస్తుతము చెల్లించుచున్న వేతనము రోజుకు రూ.312-50 ల చొప్పున పొడిగించు విషయములో పునఃపరిశీలించి నిర్ణయము తీసుకొను నిమిత్తము వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U4-127757/2013)

12/1368- విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము 52 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు వివిధ విభాగాలలో కాంట్రాక్టు పద్ధతి పై పనిచేయుచున్నారు. వీరి సేవలు వినియోగించుకొనుటకు ప్రెసిడెంటు, కృష్ణాజిల్లా స్వమైఖ్య వారితో ది:01-10-2011 నుండి 31-08-2012 వరకు 11 నెలల కాల పరిమితితో అగ్రిమెంటు చేసికొనుట జరిగినది. C.R.No.2/136, తేది:25-10-2012న కౌన్సిల్ తీర్మానము ప్రకారము ఒక్కొక్క డేటా ఎంట్రీ ఆపరేటరుకు నెలకు రూ.9,500/-లు చెల్లించుట జరుగుచున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న 52 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు సేవలు వివిధ విభాగాలలో అవసరమైయున్నందున ది:01-09-2012 నుండి 31-07-2013 వరకు 11 నెలల కాలము ప్రెసిడెంటు, కృష్ణా జిల్లా స్వమైఖ్య వారితో కాంట్రాక్టు పొడిగించుటకు ప్రస్తుతము అమలులో వున్న నియమ నిబంధనల ప్రకారము వారి సేవలు ఉపయోగించుకొనుటకు కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ గారికి అధికారము ఇవ్వవలసినదిగాను స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి6-37104/2006)

13/1369- విజయవాడ నగర పాలక సంస్థలో పనిచేయుచున్న శ్రీ డి.హనుమంతరావు, మునిసిపల్ అసిస్టెంటు ఇంజినీరు, కోడ్ నెం.4330 గారు ది.23-03-2013 న గల అర్జీ యందు తన తండ్రి శ్రీ డి.శ్రీరాములు గారిని దుర్గా నర్సింగ్ హోమ్, ఒంగోలు నందు కంటికి సంబంధించి "క్యాట్రాక్ట్ సర్జరీ" చేయించినాననియు సదరు సర్జరీకి ఖర్చు అయిన మెడికల్ బిల్లులు మొత్తము రూ.14,216/-లు మెడికల్ రీయింబర్సుమెంటుగా యిప్పించవలసినదిగా కోరినారు. దరిమిలా ఈ ఆఫీసు వారి లేఖ Rc.C4-116296/2013, Dt.30-3-13 లో సదరు శ్రీ డి.హనుమంతరావు, మునిసిపల్ అసిస్టెంటు ఇంజినీరు, కోడ్ నెం.4330 గారు సమర్పించిన బిల్లులును సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపి స్క్రూటినీ చేసి చెల్లింపదగు మొత్తము తెలుపవలసినదిగా కోరడమైనది. దరిమిలా సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు సదరు బిల్లులను స్క్రూటినీ చేసి వారి లేఖ Rc.No. 490/MR/G6/G6-II/12, Dt.20-05-2012-13 లో శ్రీ డి.హనుమంతరావు, మునిసిపల్ అసిస్టెంటు ఇంజినీరు గారి తండ్రి శ్రీ డి.శ్రీరాములు గారి కంటి సర్జరీ నిమిత్తము రూ.10,000/- (రూపాయిలు పది వేలు మాత్రమే) చెల్లించవచ్చునని తెలియజేసినారు.

కనుక, ఆంధ్రప్రదేశ్ I.M.A. రూల్సు రీడ్ విత్ జి.ఓ.యం.యస్. నెం.74, ది.15-03-2005, జి.ఓ.యం.యస్. నెం.180, ది.11-05-2006, జి.ఓ.యం.యస్. నెం.105, ది.09-04-2007 మరియు జి.ఓ.యం.యస్. నెం.397, ది.14-11-2008 HM & FW (K-1) డిపార్టుమెంటు వారి ఉత్తర్వులు ననుసరించి రూ.10,000/- (రూపాయిలు పదివేలు మాత్రమే) శ్రీ డి.హనుమంతరావు, మునిసిపల్ అసిస్టెంటు ఇంజినీరు, కోడ్ నెం.4330 గారికి మెడికల్ రీయింబర్సుమెంటుగా చెల్లించుటకు గాను అనుమతికోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C4-116296/2013)

14/1370- శ్రీ సి.హెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు ది.15.03.2013 గల అర్జీనందు తాను "Heart Problem"కు హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు ఔట్ పేషంటుగా 09-08-2012 నుండి 13-12-2012 వరకు ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు రూ.9,886/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.431/MR/G6/G6-II/12, ది.16-05-2013 నందు శ్రీ సి.హెచ్. శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన రీయింబర్సుమెంటు మొత్తము రూ.9,486/-లను ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది:15-03-2005ల ననుసరించి సిపార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.9,486/-లను మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ సి.హెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C24-114054/2013)

15/1371- విజయవాడ నగర పాలక సంస్థలో పనిచేయుచున్న శ్రీ వి.రవికుమార్, వర్కు ఇన్స్పెక్టరు, కోడ్ నెం.3758 గారు ది.21-03-2013 న గల అర్జీయందు తాను డా.రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ నందు గుండెకు సంబంధించి చికిత్స చేయించికొనినాననియు సదరు చికిత్సకు ఖర్చు అయిన మెడికల్ బిల్లులు మొత్తము రూ.15,276/-లు మెడికల్ రీయింబర్సుమెంటుగా యిప్పించవలసినదిగా కోరినారు. దరిమిలా ఈ ఆఫీసు వారి లేఖ Rc.C5-115729/2013, Dt.30-3-13 లో సదరు శ్రీ వి.రవికుమార్, వర్కు ఇన్స్పెక్టరు, కోడ్ నెం.3758 గారు సమర్పించిన బిల్లులును సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపి స్క్రూటినీ చేసి చెల్లింపదగు మొత్తము తెలుపవలసినదిగా కోరడమైనది. దరిమిలా సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు సదరు బిల్లులను స్క్రూటినీచేసి వారి లేఖ Rc.No.466/MR/G6/G6-II/12, Dt.16-05-2012-13 లో శ్రీ వి.రవికుమార్, వర్కు ఇన్స్పెక్టరు, కోడ్ నెం.3758 గారి గుండె చికిత్స నిమిత్తము రూ.15,026/- (రూపాయిలు పదిహేను వేల ఇర్వై ఆరు రూపాయిలు మాత్రమే) చెల్లించవచ్చునని తెలియజేసినారు.

కనుక, ఆంధ్రప్రదేశ్ I.M.A. రూల్సు రీడ్ విత్ జి.ఓ.యం.యస్.నెం. 74, ది.15-03-2005, జి.ఓ.యం.యస్. నెం.180, ది.11-05-2006, జి.ఓ.యం.యస్. నెం.105, ది.09-04-2007 మరియు జి.ఓ.యం.యస్. నెం.397, ది.14-11-2008 HM & FW (K-1) డిపార్టుమెంటు వారి ఉత్తర్వులు ననుసరించి రూ.15,026/- (రూపాయిలు పదిహేను వేల ఇర్వై ఆరు రూపాయిలు మాత్రమే) శ్రీ వి.రవికుమార్, వర్కు ఇన్స్పెక్టరు, కోడ్ నెం.3758 గారికి మెడికల్ రీయింబర్సుమెంటుగా చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(RC.C5-115729/2013)

16/1372- శ్రీ కె.నాగేశ్వరరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్ ది.19-12-2012న గల అర్జీనందు తాను ట్రిపుల్ వెజల్ డిసీజ్ వైద్యము నిమిత్తము రమేష్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ లిమిటెడ్, విజయవాడ నందు జూన్ 2012 నుండి నవంబరు 2012 వరకు ఔట్ పేషంటుగా చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.9,478/-లు రియింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

దరిమిలా సదరు అర్జీ మరియు మెడికల్ బిల్లులను స్క్రుటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు, తిరిగి వారి యొక్క లేఖ నెం.ఆర్.సి.నెం.632/MR/G6/G6-II/12,dt.28-05-2013 నందు శ్రీ కె.నాగేశ్వరరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్కు మెడికల్ ఖర్చు క్రింద రూ.9,478/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు-1972 రీడ్ విత్ జి.ఓ.యం.యస్.నెం.74, హెచ్.యం.& ఎఫ్.డబ్ల్యూ (కె1) డిపార్టుమెంటు ది.17.3.05 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రుటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.9,478/- (రూపాయిలు తొమ్మిది వేల నాలుగు వందల డెబ్బది ఎనిమిది రూపాయిలు మాత్రమే) మెడికల్ రీఇంబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ కె.నాగేశ్వరరావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంట్కు చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.సి1.126499/2011)

17/1373- శ్రీమతి వి. త్రిపుర సుందరి, తన అర్జీ నందు వారి భర్త అయిన శ్రీ వి.వి.యస్. రామలింగేశ్వరరావు గారు ది.25-09-2012 నుండి 26-09-2012 వరకు "Dyselectrolytemia with peripheral circulatory failure" ట్రీట్మెంటు నిమిత్తము మెట్రో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, విజయవాడ నందు ఇన్పేషంటుగా చేరి ట్రీట్మెంటు చేయించుకుంటూ ది.26-09-2012 సాయంత్రం మరణించినారని తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.20,197/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ Rc.No. 388/MR/G6/G6-II/12, dt:05-06-2013 నందు శ్రీమతి వి.త్రిపుర సుందరి భర్త: లేటు వి.వి.యస్.రామలింగేశ్వరరావు, పెన్షనరు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.13,197/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.&F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం. 180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.&F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.13,197/-లను (పదమూడు వేల నూట తొంభై ఏడు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి వి.త్రిపుర సుందరి భర్త: లేటు వి.వి.యస్.రామలింగేశ్వరరావు, పెన్షనరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-113302/2013).

18/1374- శ్రీమతి టి.అనసూయమ్మ, తన అర్జీ నందు వారి భర్త అయిన శ్రీ టి.రామారావు, రిటైర్డు డ్రైవర్ (PPO No.1332) గారు ది.29-12-2012 నుండి ది.05-01-2013 వరకు “Acute Over Chronic Kidney Disease, Acutre LVF, Fluid Over Load, K/C/O Hypertension, Diabetes Mellitus Type-II, COPD and BPF” ట్రీట్‌మెంటు నిమిత్తము లత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగాచేరి ట్రీట్‌మెంటు చేయించుకుని ది.06-01-2013న మరణించినారని తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.52,293/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారు వారి యొక్క లేఖ L.Dis.No.17314(1)/MA-F/2013, dt.05-06-2013 నందు శ్రీమతి టి.అనసూయమ్మ, W/o.లేటు టి.రామారావు, రిటైర్డు డ్రైవర్ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.51,493/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 ననుసరించి సిఫార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.51,493/-లను (యాభై ఒక్క వేల నాలుగు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి టి.అనసూయమ్మ, W/o. లేటు టి.రామారావు, రిటైర్డు డ్రైవర్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-118256 / 2012)

19/1375- ది.30.04.2013న రిటైరైన శ్రీ పి.రాజగోపాల రావు, వర్క్ ఇన్స్పెక్టరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మంచిలీపట్నం వారి లేఖ నెం.004200/P2/125/2012-13, తేది:31.05.2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు :

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.7,205/- చొప్పున ది.01.05.2013 నుండి
2. పదవీ విరమణ పారితోషికము రూ.3,51,728/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను రూ.7,205/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7/5 సం.ముల వరకు లేదా ది.15.04.2020 వరకు ఆ తదుపరి ది.16.04.2020 నుండి రూ.4,458/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు పదవీ విరమణ ఫింఛను లాభములను శ్రీ పి.రాజగోపాల రావు, రిటైర్డు వర్క్ ఇన్స్పెక్టరునకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-125933 / 2013)

20/1376- ది.12-04.2013న చనిపోయిన శ్రీ ఇ. పోతరాజు, ఎలక్ట్రీషియన్ భార్య: శ్రీమతి ఇ. మణిమాలకు ఈ దిగువ కుటుంబ పింఛను లాభములు నిర్ణయించుచూ పంపిన ఆడిట్ ఆఫీసరు, లోకల్ ఫండ్స్, మచిలీపట్నం వారి లేఖ నెం.004199/P2/124/2012-13, తేది:31.05.2013 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ మరణ గ్రాట్యూటీ రూ.5,87,016/-లు ఒకే మొత్తముగాను,
2. కుటుంబ పింఛను నెలకు రూ.12,800/-లు చొప్పున ది.13.04.2013 నుండి ది.12-04-2020 వరకు ఆ తదుపరి ది.13-04-2020 నుండి రూ.7,680/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు మరణించు వరకు లేదా పునర్వివాహము చేసుకోనంత వరకు ఏది ముందయితే అప్పటి వరకు చెల్లించవలయును.

పై కుటుంబ పింఛను లాభములు శ్రీమతి ఇ. మణిమాల, భర్త: లేటు ఇ. పోతరాజు, ఎలక్ట్రీషియన్ గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-125797/ 2013)

21/1377- శ్రీ యస్.గంగాధర శర్మ, రిటైర్డు కాంపౌండర్, హృద్రోగ చికిత్స నిమిత్తం డా.రమేష్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హస్పటల్, విజయవాడ నందు ది.05.11.2012 నుండి ది.31.03.2013 వరకు చికిత్స పొందుట వలన రూ.7,648/-లు ఖర్చు అయినదనియు, సదరు మొత్తమును రియంబర్స్‌మెంటుగా మంజూరు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత మెడికల్ బిల్లులు దాఖలు పరచిన దరిమిలా సదరు బిల్లులను సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హస్పటల్, విజయవాడ వారికి స్క్రూటినీ నిమిత్తం పంపగా, వారి ప్రొసీడింగ్స్ నెం.Rc.No.512/MR/G6/G6-II/12, ది.16.05.2013 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.6,998/-లు సిఖరముగా అనుమతించబడిన మొత్తముగా సిఫార్సు చేయడమైనది. కావున, సదరు మొత్తము రూ.6,998/-లు శ్రీ యస్.గంగాధర శర్మ, రిటైర్డు కాంపౌండర్ వారికి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి. ఎఫ్3-118501 / 2013)

22/1378- ది.07-02.2003న చనిపోయిన శ్రీ బంగారు అప్పారావు, పి.హెచ్. వర్కర్ భార్య శ్రీమతి బంగారు సింహాచలంకు ఈ దిగువ కుటుంబ పింఛను లాభములు నిర్ణయించుచూ పంపిన ఆడిట్ ఆఫీసరు, లోకల్ ఫండ్స్, మచిలీపట్నం వారి లేఖ నెం.004201/P2/129/2012-13, తేది:31.05.2013 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ మరణ గ్రాట్యూటీ రూ.2,98,650/-లు ఒకే మొత్తముగాను,
2. కుటుంబ పింఛను నెలకు రూ.8,075/-లు చొప్పున ది.08.02.2013 నుండి ది.07-02-2020 వరకు ఆ తదుపరి ది.08-02-2020 నుండి రూ.4,845/-లు చొప్పున

పింఛను నిబంధనల మేరకు మరణించు వరకు లేదా పునర్వివాహము చేసుకోనంత వరకు ఏది ముందయితే అప్పటి వరకు చెల్లించవలయును.

పై కుటుంబ పింఛను లాభములు శ్రీమతి బంగారు సింహాచలం గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-119285/ 2013)

23/1379- ది.30.06.2013న రిటైరు అగుచున్న శ్రీమతి భూపతి దుర్గమ్మ, పి.హెచ్. వర్కర్ గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మంచిలీపట్నం వారి లేఖ నెం.004195/P2/86/2012-13 S.A., తేది:08.05.2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,075/- చొప్పున ది.01.07.2013 నుండి
2. పదవీ విరమణ పారితోషికము రూ.3,94,218/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను నెలకు రూ.8,075/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తదుపరి తేది నుండి 7 సం.ముల వరకు లేదా ది.30.06.2018 వరకు ఆ తదుపరి ది.1.07.2018 నుండి నెలకు రూ.4,845/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు ఫింఛను లాభములను శ్రీమతి భూపతి దుర్గమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-119424 / 2013)

24/1380- జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004154/P2/150/2013-14, తేది: 31.05.2013 లో శ్రీమతి కె.సత్యవేదం, రిటైర్డు మెటర్నిటీ అసిస్టెంట్ వారికి ఈ క్రింది విధముగా కమ్యుటేషను పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.2,26,620/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వ్యాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.5,642/-ల నుండి నెలకు రూ.2,256/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.3,386/-లు చెల్లించబడును.

కావున పై కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీమతి కె.సత్యవేదం, రిటైర్డు మెటర్నిటీ అసిస్టెంట్ వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.3-157683 / 2013)

25/1381- జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.ఓ.సి. నెం.004155/P2/131/ 2013-14, తేది.31-5-13లో శ్రీమతి యన్.రత్నాబాయి, రిటైర్డు ఆయా వారికి ఈ క్రింది విధముగా కమ్యుటేషన్ పింఛను లాభములు నిర్ణయించి పంపినారు:

1. కమ్యూటెడ్ వాల్యూ రూ.2,52,310/- లు ఒకే మొత్తముగాను,

2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేది నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేది నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందైతే అప్పటి నుండి తన పింఛను రూ.6,417/- నుండి రూ.2,566/-లు మినహయించి మిగిలిన రూ.3,851/-లు చెల్లించబడును.

కావున, పై కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీమతి యన్.రత్నాబాయి, రిటైర్డ్ ఆయా వారికి మంజూరు చెయవలసినదిగా స్థాయి సంఘము వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-161149/12)

26/1382- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.31-05-2013తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

27/1383 - విజయవాడ నగరపాలక సంస్థకు 13వ ఆర్థిక ప్రణాళిక 2012-13 నిధుల నుండి రూ.1735.55 లక్షలు మంజూరు చేయబడినవి. అందులో 17 వర్కులకుగాను ఈ క్రింద తెలిపిన 2 డ్రైయిన్ వర్కులకు పలుమార్లు టెండర్లు పిలిచినను, కాంట్రాక్టర్లు టెండర్ల నందు పాల్గొనలేదు.

1) వించిపేటలోని పెద్ద సత్తారు వీధిలో డ్రైయిన్ నిర్మాణము చేయుటకు రూ.127.00 లక్షలు
2) ఆర్.టి.సి. వర్కు షాపు దగ్గర అండమాని బ్రహ్మయ్య వీధిలో డ్రైయిన్ నిర్మాణము చేయుటకు రూ.40.00 లక్షలు.

పైన తెలిపిన రెండు డ్రైయిను పనుల విలువ రూ.167.00 లక్షలకు బదులుగా ఈ క్రింద తెలిపిన రెండు క్రొత్త ప్రతిపాదనలు 13వ ఆర్థిక ప్రణాళిక 2012-13 నిధుల నుండి చేపట్టుటకు అనుమతి కోరుతూ కమీషనర్ మరియు డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి లేఖ నెం.ఆర్.సి.ఇ6-109420/2013, తేది: 25-05-2013న పంపుట జరిగినది.

(1) ఆర్ & బి డిపార్టుమెంట్ వారి ద్వారా గొల్లపూడి బైపాస్ రోడ్డు నుండి సితారా రోడ్డు జంక్షన్ వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణ పనులు జరుగుచున్నవి. సదరు రోడ్డులో 300 యం.యం. ఎ.సి. పంపింగ్ మెయిన్ పైపు లైను రోడ్డు బాగములో ఉన్నది. కావున ఆర్ & బి డిపార్టుమెంట్ వారు పైపు లైనును తొలగించవలసినదిగా కోరినారు. సదరు పైపు లైను ద్వారా ఊర్మిళానగర్, జోజినగర్, ఏకలవ్య నగర్, కనకదుర్గా రెడ్డి కాలనీ, ప్రజాశక్తి నగర్ మొదలగు ప్రాంతములకు నీటిని సరఫరా చేయబడున్నది. ఆ లైనును తొలగించి రోడ్డు మార్జిన్‌లో 300 యం.యం. సైజు హెచ్.డి.పి.ఇ. పైపు లైను వేయుటకు అంచనాలు రూ.48.29 లక్షలు అయినది.

(2) హెడ్ వాటర్ వర్కులోని 8 యం.జి.డి. క్లియర్ వాటర్ పంపు హౌస్‌లో 340 హెచ్.పి. సామర్థ్యము గల పంపు సెట్స్ పాతవి అగుటవలన సామర్థ్యము తగ్గినందున, ఫ్రైజర్‌పేటలో క్రొత్తగా నిర్మించిన బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు పంపింగ్ చేయుటకు వీలుపడుట లేదు. క్రొత్తగా నిర్మించిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నింపిన యెడల సింగ్‌నగర్‌లోని E.L.S.R.లను గ్రావిటీతో నింపవచ్చును తద్వారా వాటి దగ్గర ప్రస్తుతము వున్న బూస్టరు పంపు సెట్స్‌లను తొలగించవచ్చును మరియు ఎనర్జీ ఆదా చేయవచ్చును. కావున, ఫ్రైజర్‌పేటలో కొత్తగా నిర్మించిన బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నింపుటకు హెడ్ వాటర్ వర్కులోని 8 యం.జి.డి. క్లియర్ వాటర్ పంపు హౌస్‌లో 500 హెచ్.పి. సామర్థ్యము గల పంపు సెట్స్ ఏర్పాటు చేయవలసి వున్నందున సదరు అంచనా విలువ రూ.98.11 లక్షలు అయినది.

కావున, క్రొత్తగా ప్రతిపాదించిన ఈ క్రింది తెలిపిన పనులకు పరిపాలన మంజూరు కొరకు వ్రాసిన ప్రతిపాదన ఆమోదము కోరడమైనది.

1) గొల్లపూడి బైపాస్ రోడ్డు నుండి సితారా రోడ్డు జంక్షన్ వరకు 315 యం.యం. హెచ్.డి.పి.ఇ.పైపు లైను వేయుటకు అంచనా విలువ రూ.48.29 లక్షలు.

2) హెడ్ వాటర్ వర్క్సులోని 8 యం.జి.డి. క్లియర్ వాటర్ పంపు హౌస్‌లో 500 హెచ్.పి. సామర్ధ్యము గల పంపు సెట్స్ ఏర్పాటు చేయుటకు అంచనా విలువ రూ.98.11 లక్షలు. (ఆర్.సి.ఇ6-109420/2003)

28/1384- విజయవాడ నగరపాలక సంస్థ పార్కులలో ఉదయము వేళలలో వాకింగ్‌చేయుటకు అనేక మంది ప్రజలు ఆసక్తి కనపరుచుచున్నారు. ఆయా వాకర్స్ నుండి నామమాత్రము ఫీజు వసూలు చేయుట వలన ఆయా పార్కుల నిర్వహణా వ్యయమును కొంతమేర రాబట్టవచ్చును. దీనివలన నగరపాలక సంస్థకు స్వల్ప ఆదాయము వచ్చుటయేకాక కొంతమేర నిర్వహణ నిమిత్తం ఆర్థిక భారము తగ్గును. కావున దిగువ పేర్కొనిన పార్కులు వాకింగ్‌కు అనువుగా ఎంపిక చేయడమైనది.

1. రాజీవ్ గాంధి పార్కు
2. గాంధీపార్కు
3. డా కె ఎల్‌రావు పార్కు
4. గోరాపార్కు
5. స్వాతంత్ర్య సంగ్రామ చిత్ర భవనము గ్రీనరీ ట్రాక్

పైన పేర్కొన్న పార్కులలో వాకింగ్ చేయుటకు అనుమతించుచూ సదరు వాకర్స్ నుండి నెలకు ఒక్కొక్కరికి రు50/- చొప్పున మరియు రాజీవ్ గాంధీ పార్కు నందు రూ.100/- చొప్పున నామమాత్రము ఫీజును వసూలు చేయుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.హెచ్.1-117277 / 2013)

29/1385- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుచున్న రాజీవ్ గాంధీ పార్కునందలి స్కేటింగ్‌రింగ్‌ను లీజుకిచ్చుటకు మరియు రిపేర్లుచేసుకొని రింగ్ వైశాల్యమును పెంచుటకును కార్పోరేషన్‌కు ఆర్థిక భారము లేకుండా రాబడి వచ్చు విధముగా ఏర్పాటు చేయుటకు ఆసక్తి గల ఏజన్సీలనుండి ఆసక్తి వ్యక్తీకరణను పత్రికాముఖముగా ఆహ్వానించడమైనది.

రాజీవ్ గాంధీ పార్కు నందలి సదరు స్కేటింగ్‌రింగ్‌ను ఆయా ఏజన్సీల వారు వారి స్వంత పెట్టుబడితో మరమ్మత్తులు చేసి వారే నడుపుకొనుటకు నగరపాలక సంస్థకు సదరు స్కేటింగ్ రింగ్ నిమిత్తము లీజును చెల్లించుటకు ఇరువురు పెట్టుబడిదారులు ప్రతిపాదనలు సమర్పించియున్నారు. కాగా అందు శ్రీమతి నిర్మలగారు చేసిన ప్రతిపాదనలు పూర్తి స్థాయిలో వున్నందున వారి ప్రతిపాదనలు పరిగణించుచూ దిగువవిధముగా చూపడమైనది

పెట్టుబడిదారుని పేరు : **శ్రీమతి నాగోతి నిర్మల**

| **ప్రస్తుత స్కేటింగ్ రింగ్ ఏరియా స్కేర్ మీ లలో** | **లీజు కాలము** | **ప్రవేశ రుసుము రూ.** | **కేటా యించు సమ యము** | **రిపేర్లకగు వ్యయ అంచనా రూ.** | **విస్తరణకగు వ్యయ అంచనా రూ.** | **మొత్తం వ్యయ అంచనా రూ.** | **నిర్మా ణ కాల వ్యవధి** | **కార్పోరేషన్‌కు చెల్లించు లీజు మొత్తము సంవత్సరము నకు రూ.** |
|---|---|---|---|---|---|---|---|---|
| 827.02 | 3 సంవత్సరములు | 300/- లకు | 1 గంట రోజుకు | 3,59,850 | 3,84,979 | 7,44,829 | 6 నెలలు | 36000 |

శ్రీమతి నిర్మల అను పెట్టుబడిదారులు వారి స్వంత పెట్టుబడితో నగరపాలక సంస్థ యింజినీరింగ్ ఉద్యానవనశాఖ మరియు యితర టెక్నికల్ అధికారుల పర్యవేక్షణలో ప్రస్తుతం వున్న స్కేటింగ్‌రింగ్‌కు మరమ్మత్తులుచేసి డి.పి.ఆర్. ప్రకారము ఎక్స్‌టెన్షన్ చేయుటకు మరియు సదరు స్కేటింగ్ రింగ్‌ను వారే మూడు సంవత్సరములపాటు నిర్వహించుకొనుటకు నగరపాలక సంస్థకు పైన పేర్కొన్న విధముగా లీజు మొత్తము చెల్లించుటకు ప్రతిపాదించడమైనది.

సదరు లీజుదారులు అంగీకారలేఖ యిచ్చిన పది రోజులలోగా పూర్తి ప్రాజెక్టు రిపోర్టును సమర్పించి ఆమోదము పొందిన పిమ్మట ఏడు రోజులలో స్థలమును స్వాధీనము చేసుకొని పై పట్టికలో నిర్దేశించిన కాలవ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తిచేయవలయును మరియు పనిని ప్రారంభించుటకు ముందుగా లీజు మొత్తముపై 25% సెక్యూరిటీ డిపాజిట్‌గా నగరపాలక సంస్థకు చెల్లించవలయును సదరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము లీజుకాలము పూర్తి అగునంతవరకు నగరపాలక సంస్థ నందు ఉంచబడి లీజు అగ్రిమెంటు కండీషనుల ననుసరించి ఎటువంటి వడ్డీ లేకుండా తిరిగి లీజుదారునికి చెల్లింపబడును.

పైన పేర్కొన్న స్కేటింగ్ రింగ్‌ను మరమ్మత్తులుచేసి విస్తరించుటకు అనుమతించుచూ మూడు సంవత్సరములపాటు లీజు కిచ్చుటకు స్థాయీ సంఘమువారి అనుమతి కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.H1-120514/13)

New Subjects Added :

30/1386- విజయవాడ నగరపాలక సంస్థ నందు జె.యన్.యన్.యు.ఆర్.యం., పథకం క్రింద అకౌంట్సు నిర్వహణకు మరియు యుటిలైజేషన్ సర్టిఫికెట్ తయారీకి అనుభవజ్ఞులైన కన్సల్‌టెంట్స్ అవసరము ఉన్నందున విజయవాడ నగరపాలక సంస్థలో కాంట్రాక్టు పద్దతిలో అకౌంట్సు కన్సల్‌టెంట్‌గా పనిచేయుటకు అభ్యర్ధులను ఇంటర్వ్యూచేసి శ్రీమతి బొజ్జా దేవి మంగ గారిని ఎంపిక చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ అకౌంట్సు నిర్వహణకు శ్రీమతి బొజ్జా దేవి మంగ గారిని రూ.35,000/-లు వేతనముతో ఒక సంవత్సరము కాలము వరకు పనిచేయుటకు మరియు ప్రతి సంవత్సరము 5% రెమ్యునరేషన్ పెంచుకొను పద్దతిపై శ్రీమతి బొజ్జా దేవి మంగ గారిని కాంట్రాక్టు పద్దతిపై నియమించుచూ స్థాయీ సంఘము వారి అనుమతికి లోబడి ఉత్తర్వులు ఇవ్వడమైనది. మరియు అమలులో ఉన్న కాంట్రాక్టు సిబ్బంది నియమ నిబంధనల ప్రకారము అవసరమైనచో ఆమెను తొలగించుటకు కమీషనరు గారికి అధికారము ఇవ్వవలసినదిగా స్థాయీ సంఘము వారిని అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C6-61088/06).

31/1387- శ్రీ జి.రంగరాజు, రిటైర్డు వర్కు ఇన్‌స్పెక్టరు (PPO No.3071) కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ ఆర్.ఓ.సి. నెం.004166/P2/128/2013-14, తేది.29-5-13 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషన్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు :

1. కమ్యూటెడ్ వాల్యూ రూ.5,14,315/- లు ఒకే మొత్తముగాను,

2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేది నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేది నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందైతే అప్పటి నుండి తన పింఛను రూ.12,800/- నుండి రూ.5,120/-లు మినహాయించి మిగిలిన రూ.7,680/-లు చెల్లించబడును.

కావున, పై కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీ జి.రంగరాజు, రిటైర్డ్ వర్కు ఇన్‌స్పెక్టరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయి సంఘము వారిని కోరుతున్న ఆఫీసు ప్రస్థావన చదవడమైనది. (Rc.C11-157690 / 2012)

32/1388- శ్రీ కె.నాగేశ్వర రావు (PPO No.3055), రిటైర్డు సీనియర్ అసిస్టెంటుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004148/P2/161/2013-14, తేది.6-6-2013 నందు ఈ దిగువ తెల్పిన విధముగా సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు :

1. సవరించిన వార్ధక్యపు పింఛను రూ.12,475/-లు, తేది: 01-08-2013 నుండి ఒకే మొత్తముగాను,
2. సవరించిన పదవీ విరమణ పారితోషికము రూ.6,09,015 - 5,69,118 = రూ.39,897/-లు ఒకే మొత్తముగాను,

3. సవరించిన కుటుంబ పింఛను నెలకు రూ.12,475/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7/5 సం.ముల వరకు లేదా ది.13-01-2020 వరకు ఆ తదుపరి ది.14-01-2020 నుండి రూ.7,485/-లు చొప్పున చెల్లించబడును.

కావున, సదరు సవరించిన పదవీ విరమణ పింఛను లాభములను శ్రీ కె.నాగేశ్వర రావు, రిటైర్డు సీనియర్ అసిస్టెంటుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-149741 / 2012)

33/1389- శ్రీ షా అబ్దుల్ అజీజ్, రిటైరు కాబోవుచున్న ఆఫీసు సబార్డినేట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మంచిలీపట్నం వారి లేఖ నెం.004198/P2/120/2013-2014, తేది:27.05.2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. పదవీ విరమణ పింఛను రూ.8,770/- చొప్పున ది.01.08.2013 నుండి
2. పదవీ విరమణ పారితోషికము రూ.4,28,142/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను రూ.8,770/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7/5 సం.ముల వరకు లేదా ది.31.07.2018 వరకు ఆ తదుపరి ది.01.08.2018 నుండి రూ.5,262/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు వార్ధక్యపు ఫింఛను లాభములను శ్రీ షా అబ్దుల్ అజీజ్, రిటైర్డు ఆఫీస్ సబార్డినేట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-118523 / 2013)

34/1390- శ్రీ సైకం శ్రీరాములు, రిటైర్డు వర్కు ఇన్‌స్పెక్టరు కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మంచిలీపట్నం వారి లేఖ నెం.004197/P2/119/2013-2014, తేది:27.05.2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. పదవీ విరమణ పింఛను రూ.6,791/- చొప్పున ది.01.06.2013 నుండి
2. పదవీ విరమణ పారితోషికము రూ.3,31,520/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను రూ.6,791/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తేది నుండి 7/5 సం.ముల వరకు లేదా ది.31.05.2020 వరకు ఆ తదుపరి ది.1.06.2020 నుండి రూ.4,980/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు పదవీ విరమణ ఫింఛను లాభములను శ్రీ సైకం శ్రీరాములు, రిటైర్డు వర్కు ఇన్‌స్పెక్టరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-114630 / 2013)

35/1391- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఈ దిగువ పేర్కొనబడిన టాయిలెట్ కాంప్లెక్స్‌లను పే అండ్ యూజ్ టాయిలెట్స్ నిర్వహణ కాంట్రాక్ట్ మార్చి, 2013 తో ముగిసినందున సదరు టాయిలేట్ లను వినియోగించినందుకు ప్రజల నుండి నిర్ణీత రుసుము అనగా స్నానము శాల ఉపయోగించినందుకు మనిషికి ఒక్కింటికి రూ.3/-, మరుగు దోడ్డి ఉపయోగించినందుకు మనిషికి ఒక్కింటికి రూ.2/- లు ఫీజులను వసూళ్లు చేసుకొని ఒక సంవత్సర కాలముపాటు స్వయం సహాయక పొదుపు సంఘాల సభ్యుల నుండి టెండర్లు పిలవడమైనది. ది.10.04.2013 తేదిన వచ్చిన సీల్డు టెండర్లలో విజయవాడ నగరపాలక సంస్థ నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూకన్నా ఎక్కువ కోడ్ చేసినారు. సదరు టెండర్‌దారులలో హెచ్చు మొత్తములో ఆఫర్ చేసిన ఈ దిగువ టెండర్లను అమోదించు నిమిత్తము స్థాయీ సంఘం వారి ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన

చదవటమైనది.

| వరుస సంఖ్య | టాయిలెట్ కాంప్లెక్స్ పేరు | ఎక్కువ మొత్తములో ఆఫర్ చేసిన టెండర్‌దారుని గ్రూపు పేరు | నగరపాలక సంస్థ నిర్ణయించిన ధర రూ. | ఆఫర్ చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | రాజీవ్ గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వెనుక | ఫ్రాన్సిస్ మహిళా పొదుపు సంఘం | 46,400 | 1,00,000 |
| 2 | ఉడా పార్కు ఆర్.టి.సి. బస్‌స్టాండ్ వద్ద | శ్రీ దుర్గా శానిటేషన్ వర్కర్స్ వెల్‌ఫేర్ సొసైటి | 1,45,000 | 1,65,000 |
| 3 | రైతు బజార్ పటమట | చందు శానిటేషన్ వర్కర్స్ వెల్‌ఫేర్ అసోషియేషన్ | 1,19,006 | 2,29,000 |
| 4 | విజయకృష్ణ ఘాట్, రాణిగారి తోట | కన్యాకుమారి ఎరుకుల స్కావెంజర్ సంక్షేమ సంఘం | 68,000 | 90,000 |
| 5 | సర్కిల్-III ఆఫీసు వద్ద | చందు శానిటేషన్ వర్కర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ | 45,000 | 1,10,000 |
| 6 | హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్ వద్ద | చంద్రశేఖర్ స్కావెంజర్ వర్కర్స్ వెల్‌ఫేర్ సొసైటి | 85,000 | 1,40,000 |
| 7 | గోపాలరెడ్డి రోడ్ కోర్టు వద్ద | వైదేహి డ్వాక్రా గ్రూపు | 1,60,000 | 1,95,000 |
| 8 | ఇందిరాగాంధీ స్టేడియం కాంప్లెక్స్, మహాత్మాగాంధీ రోడ్డు | దుర్గాభవాని మహిళా పొదుపు సంఘం | 1,00,000 | 1,40,501 |
| 9 | ఇందిరాగాంధీ స్టేడియం వద్ద మహాత్మాగాంధీ రోడ్డు | కిరణ్మయి మహిళా డ్వాక్రా గ్రూపు | 1,00,501 | 1,50,501 |
| 10 | పద్మావతి ఘాట్ వద్ద | వైష్ణవి మహిళా పొదుపు సంఘం | 1,00,009 | 1,45,000 |
| 11 | ఆర్.టి.సి.బస్‌స్టాండ్ వద్ద ట్యాక్సీ స్టాండ్ | కన్యాకుమారి ఎరుకుల స్కావెంజర్స్ సంక్షేమ సంఘం | 1,69,000 | 1,91,000 |
| 12 | ఏలూరు లాకుల వద్ద గాంధీనగర్ | ఫ్రాన్సిస్ మహిళా పొదుపు సంఘం | 3,60,000 | 6,66,600 |
| 13 | విజయడైరీ పార్లర్, లెనిన్ సెంటర్ వద్ద | చందు శానిటేషన్ వర్కర్స్ వెల్‌ఫేర్ సొసైటి | 3,65,501 | 6,10,000 |

(ఆర్.సి.ఎఫ్.9-113769/2013)

36/1392 - ది.18-12-2012న చనిపోయిన శ్రీ ముద్రబోయిన శ్రీను, పి.హెచ్. వర్కర్ గారి భార్య శ్రీమతి ముద్రబోయిన పద్మావతినకు ఈ దిగువ కుటుంబ పింఛను లాభములు నిర్ణయించుచూ పంపిన ఆడిట్ ఆఫీసరు, లోకల్ ఫండ్స్, మచిలీపట్నం వారి లేఖ నెం.0044202/P2/160/2013-14, తేది:6.6.2013 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. కుటుంబ పింఛను నెలకు రూ.5,150/-లు చొప్పున ది.19-12-2012 నుండి
2. పదవీ మరణ గ్రాట్యూటీ రూ.1,37,133/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను నెలకు రూ.5,150/-లు చొప్పున ది.19.12.2012 నుండి 7 లేదా 5 సంవత్సరముల వరకు లేదా ది.18-12-2019 వరకు ఆ తదుపరి ది.19-12-2019 నుండి రూ.3,350/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు మరణించు వరకు లేదా పునర్వివాహము చేసుకోనంత వరకు ఏది ముందయితే అప్పటి వరకు చెల్లించవలయును.

పై కుటుంబ పింఛను లాభములు శ్రీమతి ముద్రబోయిన పద్మావతి గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-123145/ 2013)

37/1393 - ది.18-01-2013న చనిపోయిన శ్రీ గుర్రం సాంబశివరావు, పి.హెచ్. వర్కర్ గారి భార్య శ్రీమతి గుర్రం నాగ రాజ కుమారినకు ఈ దిగువ కుటుంబ పింఛను లాభములు నిర్ణయించుచూ పంపిన ఆడిట్ ఆఫీసరు, లోకల్ ఫండ్స్, మచిలీపట్నం వారి లేఖ నెం.004205/P2/178/2013-14, తేది:10.06.2013 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. కుటుంబ పింఛను నెలకు రూ.8,075/-లు చొప్పున ది.9-01-2013 నుండి
2. పదవీ మరణ గ్రాట్యూటీ రూ.3,94,218/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను నెలకు రూ.8,075/-లు చొప్పున ది.9.01.2013 నుండి 7 లేక 5 సంవత్సరముల వరకు లేదా ది.30-06-2018 వరకు ఆ తదుపరి ది.01-07-2018 నుండి రూ.4,845/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు మరణించు వరకు లేదా పునర్వివాహము చేసుకోనంత వరకు ఏది ముందయితే అప్పటి వరకు చెల్లించవలయును.

పై కుటుంబ పింఛను లాభములు శ్రీమతి గుర్రం నాగ రాజ కుమారి గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-112333/ 2013)

38/1394 - ది.28.02.2013న రిటైరు అయిన శ్రీ మంగళగిరి అప్పారావు, రిటైర్డు పి.హెచ్. వర్కర్ గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మంచిలీపట్నం వారి లేఖ నెం.004203/P2/162/2013-14, తేది:06.06.2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. స్వచ్ఛంధ పదవీ విరమణ పింఛను నెలకు రూ.6,162/-లు చొప్పున ది.01.03.2013 నుండి
2. పదవీ విరమణ పారితోషికము రూ.3,00,809/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను నెలకు రూ.6,162/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తదుపరి తేది నుండి 7 సం.ముల వరకు లేదా ది.30.06.2020 వరకు ఆ తదుపరి ది.1.07.2020 నుండి నెలకు రూ.3,873/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు ఫింఛను లాభములను శ్రీ మంగళగిరి అప్పారావు, రిటైర్డు పి.హెచ్. వర్కర్‌నకు మంజూరు చేయుటకుగాను స్దాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-122261 / 2013)

39/1395- జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మంచిలీపట్నం వారి లేఖ నెం.004142/P2/127/2013-14, తేది:29.05.2013 నందు శ్రీ యం. ప్రసాదరావు, రిటైర్డు శానిటరీ సూపర్‌వైజర్ వారికి ఈ దిగువ తెల్పిన విధముగా సవరించిన పదవీ విరమణ పారితోషికము నిర్ణయించి పంపినారు :

సవరించిన పదవీ విరమణ పారితోషికము రూ.7,12,751/-లు

శ్రీ యం.ప్రసాదరావు, రిటైర్డు శానిటరీ సూపర్‌వైజర్ వారికి గతములో రూ.6,83,892/-లు పదవీ విరమణ పారితోషికము మంజూరు అయినందున, ప్రస్తుతము రెండు మొత్తముల వ్యత్యాసము రూ.28,859/-లు (7,12,751/- -- 6,83,892/- = 28,859/-) మంజూరు చేయుటకుగాను స్దాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-122805 / 2013)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

# పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ టి.రామ గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సమావేశములు - తీర్మానములు- పంపుట - గురించి.

-:-

ది.13-07-2013న జరిగిన స్థాయీ సంఘ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌ఛార్జి.

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

## ది.13-07-2013న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/1357 | రాటిఫై చేయడమైనది. |
| 2/1358 | ఆఫీసు వారి సూచనను వాయిదా వేయడమైనది. |
| 3/1359 | ఆమోదించడమైనది. |
| 4/1360 నుండి 8/1364 వరకు | ఆఫీసు వారి సూచనను వాయిదా వేయడమైనది. |
| 9/1365 | రాటిఫై చేయడమైనది. |
| 10/1366 నుండి 25/1381 వరకు | ఆమోదించడమైనది. |
| 26/1382 | రికార్డు చేయడమైనది. |
| 27/1383 | ఆఫీసు వారి సూచనను వాయిదా వేయడమైనది. |
| 28/1384 | ఆఫీసు వారి సూచన తిరస్కరించడమైనది. |
| 29/1385 | ఆఫీసు వారి సూచనను వాయిదా వేయడమైనది. |
| 30/1386 నుండి 39/1395 వరకు | ఆమోదించడమైనది. |

సం./- టి. రామగోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- డా. బుద్ధ ప్రకాష్ ఎం.జ్యోతి,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
**Annexure to item No.26/1382 In Agenda**
**STATEMENT OF RECEIPT AND EXPENDITURE FOR GENERAL AND EDUCATION FUNDS Etc.,**
**FROM 01-05-2013 TO 31-05-2013**

| Particulars | Opening Balance as on dt. 01-05-2013 | Income | Transfer of Funds | Total | Expenditure | Closing Balance dt. 31-05-2013 |
|---|---|---|---|---|---|---|
| | (Rs.) | (Rs.) | (Rs.) | (Rs.) | (Rs.) | (Rs.) |
| **1)General Fund** | | | | | | |
| a) General Funds | 1,89,31,142 | 14,34,88,096 | 1,23,67,377 | 16,24,19,238 | 15,53,26,827 | 70,92,411 |
| b) P.F.Account | 15,25,151 | 0 | | 15,25,151 | 0 | 15,25,151 |
| c) Escrow Account - UBI | 10,806 | 0 | | 10,806 | 0 | 10,806 |
| d) Escrow Account - HUDCO | 9,74,38,646 | 0 | | 9,74,38,646 | 1,87,04,904 | 7,87,33,742 |
| 2)12th Finance Commission | 8,96,352 | 0 | | 8,96,352 | 0 | 8,96,352 |
| 3)13th Finance Commission | 5,69,02,336 | 0 | | 5,69,02,336 | 59,16,970 | 5,09,85,366 |
| 4)JAKKAMPUDI LAY-OUT | 6,40,225 | 1,02,12,604 | | 1,08,52,829 | 1,02,12,604 | 6,40,225 |
| 5)J.N.N.U.R.M | 6,58,76,998 | 53,98,54,773 | | 60,57,31,771 | 54,00,96,145 | 6,56,35,626 |
| **6)Other Funds** | | | | | | 0 |
| a) Education Funds | 2,44,66,671 | 2,34,39,812 | | 4,79,06,483 | 2,48,73,025 | 2,30,33,458 |
| b) ILCS Funds | 8,50,945 | 0 | | 8,50,945 | 0 | 8,50,945 |
| c) M.P.Grant Funds | 7,33,191 | 5,38,092 | | 12,71,283 | 5,38,092 | 7,33,191 |
| d) SJSRY Funds | 20,46,951 | 0 | | 20,46,951 | 10,67,531 | 9,79,420 |
| e) Pavalavaddi | 1,52,00,044 | 0 | | 1,52,00,044 | 0 | 1,52,00,044 |
| f) Baalika Samvruddhi Yojana | 67,750 | 0 | | 67,750 | 0 | 67,750 |
| g) RAJEEV PALLEBATA | 15,79,405 | 0 | | 15,79,405 | 0 | 15,79,405 |
| h) RAY | 2,96,172 | 0 | | 2,96,172 | 0 | 2,96,172 |
| i) ACDP | 23,79,776 | 5,00,000 | | 28,79,776 | 5,00,000 | 23,79,776 |
| **Total** | **28,98,42,561** | **71,80,33,377** | **1,23,67,377** | **100,78,75,938** | **75,72,36,098** | **25,06,39,840** |

| STATEMENT SHOWING RECEIPTS AND PAYMENTS<br>FROM 01-05-2013 TO 31-05-2013 | |
|---|---|
| **RECEIPTS :** | Rs. |
| Taxes | 1,07,09,038 |
| Other Taxes | 4,27,79,058 |
| Stamp Duty | 9,00,00,000 |
| **Total :** | **14,34,88,096** |
| | |
| **Expenditure** : | |
| **Establishment** | |
| Employees salaries | 4,97,26,367 |
| Time Scale NMRs salaries | 20,80,411 |
| Pension Expenditure | 1,47,53,679 |
| Retd.Employees Earned Leave | 22,69,239 |
| Employees Service Recoveries | 32,63,104 |
| **(A)** | **7,20,92,800** |
| **Administration and O&M Charges** | |
| DWCUA Groups wages | 1,34,34,021 |
| Contract Employees wages | 36,95,248 |
| ESI | 29,31,392 |
| Censes Expenditure | 85,739 |
| LTCC& HTCC Charges | 1,87,04,904 |
| Real Energy Payments | 13,61,485 |
| Oil bills | 53,77,298 |
| Phone bills | 3,81,720 |
| Health Section bills | 20,41,769 |
| Vehicles Depot bills | 22,58,337 |
| Vehicle Insurance Bills | 7,13,280 |
| News Paper bills | 20,913 |
| Contract Labour bills | 51,55,499 |
| Engineering Section 'C' bills | 18,08,876 |
| Advertisement Charges | 5,00,000 |
| Sulbah Services | 2,92,475 |
| P.R.O Section Bills | 15,516 |
| Stationery bills | 3,99,923 |
| APSPDC development charges | 6,23,558 |
| Funeral Charges | 1,50,000 |
| VOICE bills | 6,38,282 |
| Legal Charges | 1,32,634 |
| Q.C.charges | 66,711 |
| Labour Cess | 41,340 |
| Town Planning Section Bill | 18,76,992 |
| I.T. | 8,18,656 |
| VAT bills | 2,40,042 |
| Travelling Expenditure | 12,527 |
| Transfer of Funds to JnNURM | 1,23,67,377 |
| Contractors work bills | 62,48,052 |
| FSD & EMD | 1,58,987 |
| Medical Reimbursement Bills | 6,80,474 |
| **(B)** | **8,32,34,027** |
| **A + B = Total** | **15,53,26,827** |

Sd./- M.V.Prasad,
Examiner of Accounts,
Municipal Corporation, Vijayawada.

// True Copy //

Secretary i/c,
Municipal Corporation, Vijayawada.